అక్రమార్కుడి నుంచి భూమిని కాపాడండి..

- రెండు ఎకరాల భూమిలో కంది పంటను పూర్తిగా నాశనం చేశాడు
- పోలీసులు సైతం కేసు పెడతామని బెదిరిస్తున్నారు..
- గోడు వెల్లబోసుకున్న బాధితుడు వాలూనాయక్

కృష్ణకాలనీ, సెప్టెంబర్ 14 : తనకున్న రెండు ఎకరాల భూమిని అక్రమంగా లాక్కోవాలని చూస్తున్న అజ్మీరా భద్రూనాయక్ నుంచి కాపాడి తనకు చెందేలా చూసి, న్యాయం చేయాలని భూపాలపల్లి మండలంలోని కొంపెల్లితండాకు చెందిన గుగులోత్ వాలూనాయక్ బాధితుడు వేడుకున్నాడు. శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాకతీయ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వాలూనాయక్ మాట్లాడుతూ.. భూపాలపల్లి మండలంలోని కొంపల్లి పరిధిలో సర్వే నంబర్లు 75/1లో 20 గుంటలు, 75/అ లో ఎకరం, 75/ఆ లో 20 గుంటలు, 75/ఇ లో 30 గుంటలు, 75/ఈ లో 20 గుంటల భూమిని తన తండ్రి గుగులోత్ నార్యానాయక్ 1984లో కొనుగోలు చేసినట్లు తెలిపాడు. 2007లో తన తండ్రి నార్యానాయక్ మృతి చెందాడని, ఆ తర్వాత మా అన్నదమ్ముల మధ్య ఉన్న కొన్ని తగాదాల వల్ల భూమి వద్దకు తమ కుటుంబ సభ్యులం ఎవరూ వెళ్లలేదన్నారు. 2017 నుంచి తాను ఆ భూమిలో వ్యవసాయం చేస్తున్నట్లు చెప్పాడు. భూమి పత్రాలు కూడా తన వద్ద ఉన్నాయన్నారు. భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పుల్లూరి రామయ్యపల్లికి చెందిన అజ్మీరా భద్రూనాయక్ అనే వ్యక్తి తన భూమి వద్దకు వచ్చి, 'భూమి తనదని, మీ నాన్న నాకు అమ్మాడని, నువ్వు ఎవడివి పంట పండించుకోవడానికి' అంటూ బెదిరిస్తున్నాడని అన్నారు. ఈ క్రమంలో మా నాన్న నార్యనాయక్ అమ్మినట్టుగా పత్రాలు తీసుకురావాలని కోరానన్నారు. దీంతో భద్రు నాయక్ మా నాన్న అమ్మిన పత్రాలు తీసుకురాగా అందులో ఎకరం మాత్రమే మానాన్న భద్రునాయక్‌కు అమ్మినట్టు ఉందని, భద్రూనాయక్‌కు ఇక్కడ కేవలం ఎకరం భూమి మాత్రమే ఉందన్నారు. కానీ, భద్రూనాయక్ అధికార కాంగ్రెస్ నాయకుల అండదండలతో మిగతా రెండు ఎకరాల భూమి కూడా తనదేనని బెదిరిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై పలుమార్లు పంచాయితీలు పెట్టినా రాలేదని, అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు బావమరిది మాధవరావును తీసుకొచ్చి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వెనుకాల పంచాయతీ చేసుకుందామని పిలవడంతో, తాను అక్కడికి వెళ్లానని, అక్కడ ఎమ్మెల్యే బావమరిది మాధవరావు ఇష్టమొచ్చినట్లు బూతులు తిడుతూ భూమి వదిలేయకుంటే కేసులు పెట్టించి జైల్లో వేయిస్తానని బెదిరిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశాడు. పెద్దమనుషుల సమక్షంలో మరోసారి పంచాయతీకి చేసుకుందామని చెప్పి అక్కడ నుంచి వచ్చానన్నారు. తర్వాత పెద్ద మనుషుల సమక్షంలో పంచాయతీ చేసుకుందామని పిలిచినప్పటికీ భద్రునాయక్ రాలేదని, దీంతో తనకున్న రెండెకరాల భూమిలో కంది పంట వేసుకొని సాగు చేసుకుంటున్నానన్నారు. ఇటీవలే భద్రూనాయక్ భూమి వద్దకు వచ్చి పంట వేయడానికి నువ్వు ఎవడివిరా అంటూ బెదిరింపులకు గురి చేస్తూ తన చేనులో ఉన్న కంది పంటను మొత్తం పీకి పారేశాడన్నారు. పంట పెట్టుబడికి రూ. 1.60 లక్షలు ఖర్చు అయిందని, పంట పూర్తిగా పండితే సుమారు 8 నుండి 9 క్వింటాళ్ల కంది చేతికి వచ్చేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికార కాంగ్రెస్ పార్టీ నాయకుల అండదండలతో పంటను పూర్తిగా ధ్వసం చేసి, భూమి మీదకు వస్తే చంపుతానని బెదిరిస్తున్నాడని అన్నారు. పోలీసులు సైతం తననే తిడుతున్నారని, తన మాట కనీసం పట్టించుకోవడంలేదని, తనపైనే కేసులు పెడతానంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తన భూమిని అక్రమంగా లాక్కోవాలని ప్రయత్నిస్తున్న అజ్మీరా భద్రూనాయక్ నుంచి తన భూమిని కాపాడాలని వాలూనాయక్ వేడుకున్నారు.

ఎమ్మెల్యే బావమరిదితో ప్రాణభయం ఉంది..

వివరాలు వెల్లడిస్తున్న వాలూనాయక్

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు బావమరిది మాధవరావుతో తనకు ప్రాణభయం ఉందని బాధిత రైతు గుగులోతు వాలూనాయక్ అన్నారు. భద్రూనాయక్‌కు తనకు మధ్య పంచాయతీ పెద్దమనిషిగా వచ్చిన మాధవరావు మూడు ఎకరాల భూమి మొత్తం భద్రూనాయక్‌దేనని, నువ్వు భూమి మీదకు వెళ్లినట్లయితే కేసులు పెట్టి జైల్లోకి పంపిస్తానంటున్నాడని ఆవేదన చెందాడు. వారం రోజులుగా బెదిరింపు ఫోన్ కాల్స్ వస్తున్నాయని, మాధవరావుతో తనకు ప్రాణ భయం ఉందన్నారు. మాధవరావు నుంచి తనను కాపాడాలని వేడుకున్నాడు.

జిల్లాలో తేలిన ఓటర్ల సంఖ్య

- తొమ్మిది మండలాల్లో 2,37,861మంది ఓటర్లు
- పురుషుల కంటే మహిళలే అధికం

ములుగు, సెప్టెంబర్ 14, (నమస్తే తెలంగాణ) : ములుగు జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పంచాయతీరాజ్ అధికారులు గ్రామాల వారీగా సర్వే నిర్వహించి ఓటర్ల లెక్క తేల్చారు. తొమ్మిది మండలాల్లో 174 గ్రామపంచాయతీల్లో జాబితాను విడుదల చేసి 2,37, 861మంది ఓటర్లు ఉన్నట్లుగా నిర్ధారించారు. జిల్లాలో 1,15,504మం ది పురుష ఓటర్లు ఉండగా మహిళా ఓటర్లు 1,22,332మంది ఓటర్లుగా ఉన్నారు. ట్రాన్స్‌జెండర్లు 25మంది ఓటు హక్కును కలిగి ఉన్నారు. ఏటూరునాగారం మండలంలోని 12 గ్రామపంచాయతీలలో 11,609 మంది పురుష ఓటర్లు ఉండగా 12,411 మహిళా ఓటర్లతోపాటు ఆరుగురు ట్రాన్స్ జెండర్లు కలుపుకొని 24,026మంది ఓటర్లు ఉన్నారు. గోవిందరావుపేట మండలంలోని 18జీపీలలో పురుష ఓటర్లు 11,998, మహిళా ఓటర్లు 12,769మంది, ట్రాన్స్ జెండర్లు 2తో కలుపుకొని మొత్తం 24,769మంది ఉన్నారు. వెంకటాపూర్ మండలంలోని 23 జీపీలలో జీపీలలో పురుష ఓటర్లు 13,455, మహిళా ఓటర్లు14,232 మంది, ట్రాన్స్ జెండర్ 1తో కలుపుకొని మొత్తం27,688మంది ఉన్నారు. మంగపేట మండలంలోని 25 జీపీలలో పురుష ఓటర్లు 19,200, మహిళా ఓటర్లు 19,457 మంది, ట్రాన్స్ జెండర్లు 4తో కలుపుకొని మొత్తం 38,661 మంది ఉన్నారు. తాడ్వాయి మండలంలోని 18 జీపీలలో పురుష ఓటర్లు 8,841, మహిళా ఓటర్లు 9,137 మంది, ట్రాన్స్ జెండర్1తో కలుపుకొని మొత్తం 17,979 మంది ఉన్నారు. వెంకటాపురం(నూగూరు) మండలంలోని 17జీపీల్లో పురుష ఓటర్లు 11,669, మహిళా ఓటర్లు 13,138 మంది, ట్రాన్స్ జెండర్ 1తో కలుపుకొని మొత్తం 24,808 మంది ఉన్నారు. వాజే డు మండలంలోని 17జీపీల్లో పురుష ఓటర్లు 9,220, మహిళా ఓటర్లు 9,783 మందితో కలుపుకొని మొత్తం 19,003 మంది ఉన్నారు. అదేవిధంగా కన్నాయిగూడెంలోని 11జీపీలలో పురుష ఓటర్లు 4,809, మహిళా ఓటర్లు 4,893 మందితో కలుపుకొని అత్యల్పంగా 9,702 మం ది ఓటర్లు ఉన్నారు. అత్యధికంగా జిల్లా కేంద్రమైన ములుగు మండలంలోని 32 జీపీలలో పురుష ఓటర్లు 24,703, మహిళా ఓటర్లు 26,512మం ది, ట్రాన్స్ జెండర్లు 10తో కలుపుకొని మొత్తం51,225 మంది ఓటర్లుగా నమోదై ఉన్నారు.

సీజనల్ వ్యాధుల నివారణకు పటిష్ట చర్యలు

వైద్యం కోసం వచ్చిన వారితో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో

మంగపేట, సెప్టెంబర్ 14 : జిల్లా వ్యాప్తంగా సీజనల్ వ్యాధులు ప్రబలకుం డా పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు ములుగు డీఎంహెచ్‌వో అప్పయ్య అన్నారు. మండలంలోని బ్రాహ్మణపల్లి పీహెచ్‌సీని ఆయన శనివారం సందర్శించారు. ఆసుపత్రిలోని మందుల నిల్వలు, వివిధ రికార్డులు, సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను పరిశీలించి వైద్య సిబ్బందికి సూచనలు చేశారు. అనంతరం అకినేపల్లిమల్లారంలో నిర్వహిస్తున్న వైద్యశిబిరాన్ని తనిఖీ చేశారు. పలు వీధులను పరిశీలించారు. గ్రామస్తులకు సీజనల్ వ్యాధులు..తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. జిల్లా వ్యాప్తంగా 174 పంచాయతీల్లోని 502గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి మొత్తం 23,542 మందిని పరీక్షించినట్లు ఆయన తెలిపారు. 2185 మంది జ్వరంతో ఉన్నట్లు గుర్తించామన్నారు. వీరి లో 281మందికి మలేరియా ఆర్డీటీ, 1215 మందికి డెంగ్యూ ఆర్డీటీ పరీక్షలు జరిపామని, ఎవరికీ పాజిటీవ్ రాలేదన్నారు. వైద్యులు నిఖిల్, నాగఅన్వేష్, సిబ్బంది ఉన్నారు.

రోడ్డు పనులు పూర్తి చేయాలని రాస్తారోకో

వెంకటాపురం(నూగూరు), సెప్టెంబర్ 14 : మండలకేంద్రం నుంచి ఎదిర వరకు చేపట్టిన ఆర్అండ్‌బీ ప్రధాన రహదారి పనులను పూర్తి చేయాలని కోరుతూ గ్రామస్తులు శివాలయం గుడి సెంటర్‌లో రహదారిపై బైఠాయించి రెండు గంటలపాటు రాస్తారోకో నిర్వహించారు. గ్రామస్తులు మాట్లాడుతూ రోడ్డు పనులు చేపట్టిన కాంట్రాక్టర్ సంవత్సర కాలంగా పనులను కొనసాగిస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడని అన్నారు. అధికారులు స్పందించి రోడ్డు పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని గ్రామస్తులతో మాట్లాడి రాస్తారోకోను విరమింపజేశారు.

వేలం పాటలో దక్కించుకున్న 101కేజీల లడ్డు

రామాలయం గణేశ్ లడ్డుకు రూ.90,116

భూపాలపల్లి రూరల్, సెప్టెంబర్ 14 : పట్టణంలోని సుభాష్‌కాలనీ రామాలయంలో ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద 101 లడ్డూకు శనివారం వేలం వేశారు. దీనిని కృష్ణకాలనీకి చెందిన సింగరేణి కార్మికుడు గండ్ల భీమేశ్ రూ.90,116లకు దక్కించుకున్నాడు. కార్యక్రమంలో వరసిద్ధి వినాయక కమిటీ సభ్యులు, ఎస్సై రమేశ్, కౌన్సిలర్ ముంజంపెల్లి మురళి, కో– ఆప్షన్ సభ్యులు బేతోజు వజ్రమని, మాజీ జడ్పీటీసీ లట్ట రాజబాబు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి ఆలయంలో ఓనం పండుగ

గోవిందరావుపేట, సెప్టెంబర్ 14 : మండలకేంద్రంలోని హరిహ ర క్షేత్రం అయ్యప్పస్వా మి ఆలయంలో శనివా రం ఘనంగా ఓనం పం డుగ కార్యక్రమాన్ని ని ర్వహించారు. ఆలయ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ గాంధీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. మొ దట అయ్యప్ప ఆలయంలోని అయ్యప్ప స్వామి విగ్రహాన్ని నగర సంకీర్తన నడుమ దయ్యాలవాగు వద్దకు తీసుకెళ్లి చక్రస్నానం చేయించారు. స్వామి రథం ముందు జలాభిషేకం చేశారు. కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించారు. అనంతరం ఆలయంలో అభిషేకం, పడిపూజ కార్యక్రమాలు నిర్వహించారు. మహా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.

'వేతనాలు సక్రమంగానే చెల్లిస్తున్నాం'

ములుగురూరల్, సెప్టెంబర్ 14 : ప్రభుత్వ దవాఖానలో పనిచేస్తున్న శానిటేషన్ వర్కర్లకు వేతనాలు సక్రమంగానే అందుతున్నాయని తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఎంప్లాయీస్ ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు గాదె రమేశ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దవాఖాన సూపరింటెండెంట్ చొరవతో వరంగల్ ఉమ్మడి జిల్లాలో ఏ దవాఖానలో లేని విధంగా ములుగు దవాఖానలో పనిచేస్తున్న సిబ్బందికి జూన్ మాసం వరకు వేతనాలు అందించారని అన్నారు. కొందరు ట్రేడ్ యూనియన్ నాయకులు వేతనాలు అందడం లేదని కార్మికులను తప్పు దోవ పట్టిస్తూ సమ్మె చేస్తామని బెదిరింపులకు గురి చేయడం సరికాదని అన్నారు. అసత్య ప్రచారాలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

మృతుల కుటుంబాలకు నాగజ్యోతి పరామర్శ


మృతుడి కుటుంబాన్ని పరామర్శిస్తున్న నాగజ్యోతి

తాడ్వాయి, సెప్టెంబర్ 14 : మండలంలోని వివిధ గ్రామాల్లో మృతిచెందిన వారి కుటుంబాలను శనివారం ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి పరామర్శించారు. మండలంలోని రెడ్డిగూడెం గ్రామానికి చెందిన అనంతుల సంపత్, కాటాపురంలో రామగాని లక్ష్మీనారాయణ అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. లక్ష్మీనారాయణ అంత్యక్రియలలో పాల్గొన్నారు. ఆమెవెంట బీఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు మల్లయ్య, నాయకులు బాబురావు, సమ్మయ్య, స్వరూప, రఫీక్, నర్సయ్య, తిరుపతి, కేశవరావు, వీరాచారి, విజయ, సురేశ్, హరీశ్, పులి నర్సయ్య, మోహన్‌రావు, దిలావర్‌ఖాన్, సయ్యద్ హుస్సేన్, సత్యనారాయణ, పర్వేజ్, బాబు ఉన్నారు.

బాధిత కుటుంబాలకు పుట్ట మధు పరామర్శ

శంకరంపల్లిలో బాధితుడిని పరామర్శిస్తున్న మధు

కాటారం/మహాముత్తారం, సెప్టెంబర్ 14 : కాటారం మండలంలో పలు బాధిత కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పరామర్శించారు. కొత్తపల్లిలో ఇటీవల బోగిరి ప్రవళిక, కోట రాజయ్య, నస్తూరుపల్లిలో మెరిజాల వెంకటయ్య, శంకరంపల్లిలో కందికొండ వైష్ణవి మృతి చెందగా శనివారం ఆయా కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే కొత్తపల్లిలో పాగె మల్లయ్య, శంకరంపల్లిలో పోత శ్రావణ్‌కుమార్ అనారోగ్యంతో బాధపడుతుండగా వారిని కలిసి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని భరోసా కల్పించారు. ఓ కేసు విషయంలో పరకాల సబ్ జైల్లో ఉన్న మహాముత్తారం మండల బీఆర్ఎస్ యువ నాయకుడు బోడ బాలాజీని పుట్ట మధు శనివారం పరామర్శించారు. ఆయా కార్యక్రమాల్లో ఆయన వెంట బీఆర్ఎస్ మండల ఇన్‌చార్జి జోడు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు వెంకటేశ్వరరావు, సడవలి, నాయకులు ఉప్పు సంతోష్, కొండపర్తి రవి, తిరుపతి, లింగయ్య, జక్కు శ్రావణ్, నిట్టూరి శేఖర్, జాగిరి మహేశ్, తాటి రాజ్‌కుమార్, పెద్ది లక్ష్మయ్య, సాగె రవికుమార్, కన్నీరు స్వామి, సమ్మయ్య, అజ్మీరా దేవానాయక్, రజాకర్, రాజిరెడ్డి, మార్క రాముగౌడ్, సంపత్, రాజునాయక్ ఉన్నారు.

జిల్లా సైన్స్ అధికారిపై చర్యలు తీసుకోవాలి

మంత్రికి యూఎస్పీసీ ఫిర్యాదు

మంత్రికి ఫిర్యాదు చేస్తున్న నాయకులు

ములుగు, సెప్టెంబర్14, (నమస్తే తెలంగాణ) : జిల్లా విద్యాశాఖ అధికారికి వంత పాడుతూ ఆయన అండదండలతో ఉపాధ్యాయులతోపాటు ప్రైవేట్ పాఠశాలల వద్ద వసూళ్లకు పాల్పడుతున్న జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్‌ను విధుల నుంచి తొలగించాలని కోరుతూ ఉపాధ్యాయ సం ఘం ఐక్య పోరాట వేదిక(యూఎస్పీసీ) నా యకులు శనివారం హనుమకొండలో మంత్రి సీతక్క ను కలిసి ఫిర్యాదు చేశారు. రాష్ట్ర బా ధ్యుడు చాప బాబు డీఈవో చేస్తున్న అవినీతి అక్రమాలను మంత్రికి వివరించారు. సైన్స్ అధికారిగా, ఏసీజీఈగా విధులు నిర్వహిస్తున్న అప్పని జయదేవ్ ఉపాధ్యాయుడిని అనే విషయా న్ని మరిచి దళారీ పాత్ర పోషిస్తూ ఉపాధ్యాయుల నుంచి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నాడని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అలాగే విద్యాశాఖలో క్వాలిటీ కోఆర్డినేటర్‌గా నియామకమైన మల్లారెడ్డి అక్రమ నియామకాన్ని రద్దు చేయాలని కోరారు. ఇటీవల విద్యాశాఖలో జరిగిన పదోన్నతులలో అక్రమాలు జరిగాయని మంత్రికి తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ బాధ్యులు వాసుదేవరెడ్డి, ఆదిరెడ్డి, హట్కార్ సమ్మయ్య, రేగ నరేంద్రకుమార్, జక్కుల వెంకటస్వామి, మంకిడి రవి, లక్ష్మయ్య, పాపారావు, భాస్కర్ ఉన్నారు.

క్రీడా స్ఫూర్తితో ఆటలు ఆడాలి

భూపాలపల్లి రూరల్, సెప్టెంబర్ 14: క్రీడాకారులందరూ ఆటలను క్రీడా స్ఫూర్తితో ఆడాలని ఏరియా ఇంజినీర్ కే రామకృష్ణారెడ్డి అన్నారు. శనివారం భూపాలపల్లి ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్, గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం లో రీజినల్ లెవెల్ రామగుండం, భూపాలపల్లి ఏరియాల వాలీ బాల్ పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఏరియా ఇం జినీర్ హాజరై వాలీ బాల్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ మంచి ఆటను ప్రదర్శించి రీజినల్ స్థా యి పోటీల్లో విజేతలుగా నిలువాలని ఆకాంక్షించారు. అనంతరం జరుగబోయే కంపెనీ స్థాయి పోటీల్లో గెలుపొంది, కోల్ ఇండియా పోటీల్లో సింగరేణి విజయ పతాకాన్ని ఎగురవేయాలని సూచించారు. కార్యక్రమములో ఏ రియా అధికార ప్రతినిధి కావూరి మారుతి, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేశ్, ఐఎన్‌టీయూసీ బ్రాం చ్ ఉపాధ్యక్షుడు జోగ బుచ్చయ్య, క్రీడల గౌ రవ కార్యదర్శి శ్రవణ్‌కుమార్, అసిస్టెంట్ స్పోర్ట్స్ సూ పర్ వైజర్ శ్రీనివాస్, స్పోర్ట్స్ కో– ఆర్డినేటర్ వై తిరుమల్, కెప్టెన్ నాగరాజు పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో ఎమ్మెల్యే తనిఖీ

వాజేడు, సెప్టెంబర్ 14 : మండలకేంద్రంలోని పీహెచ్‌ని శనివారం భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఆకస్మికంగా తనిఖీ చేశా రు. రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై వైద్యాధికారి మధుకర్‌ను అడిగి తెలుసుకున్నారు. అందుబాటులో ఉన్న మందుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎక్సరే, ల్యాబ్ గ దులను పరిశీలించి వైద్యసిబ్బందితో మాట్లాడారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. అనంతరం స్థానిక కాంగ్రెస్ నాయకుడి ఇంటి వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న రహదారులకు మరమ్మతులతో పాటు పంట నష్టంపై ప్రభుత్వానికి నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు.

లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే జీఎస్ఆర్

పేదలకు అండగా సీఎంఆర్ఎఫ్

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

భూపాలపల్లి రూరల్, సెప్టెంబర్ 14 : సీఎం సహాయ నిధి పేద ప్రజలకు ఆర్థికంగా అండగా నిలుస్తున్నదని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శనివారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో మొగుళ్లపల్లి, టేకుమట్ల, రేగొండ, గోరికొత్తపల్లి మండలాల్లోని 60 మందికి రూ.18,98,500 విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ సీఎం ఆర్థిక సహాయాన్ని మంజూరు చేస్తున్నారని తెలిపారు. నవరాత్రులను పురస్కరించుకొని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన గణనాథుకి ఎమ్మెల్యే పూజలు చేసి మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

మంత్రుల కమిటీని ఉపసంహరించుకోవాలి


మాట్లాడుతున్న మాల మహానాడు నాయకులు

ములుగురూరల్, సెప్టెంబర్14 : ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ అమలు కోసం ప్రభుత్వం నియమించిన మంత్రుల కమిటీని వెంటనే ఉపసంహరించుకోవాలని మాల మహానాడు నాయకులు అన్నారు. శనివారం ములుగులో సమావేశమై మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ అమలు కోసం మంత్రుల కమిటీని ఏర్పాటు చేయడాన్ని వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. అనంతరం మాల ఐక్య వేదిక జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా గంపల శివకుమార్, కోకన్వీనర్‌గా గుండాల రఘులను ఎన్నుకున్నారు. అదేవిధంగా మండల కమిటీలను సైతం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

అన్నారం బరాజ్ ఇసుక మేటలపై కొనసాగుతున్న సర్వే

మేడిగడ్డలో తాత్కాలికంగా నిలిచిన ప్రవాహ అంచనా పరీక్షలు

మహదేవపూర్ (కాళేశ్వరం), సెప్టెంబర్ 14 : మహదేవపూర్ మండల పరిధి అన్నారం బరాజ్ వద్ద ఎన్‌డీఎస్ఏ(నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ) సూచనల మేరకు ఇసుక మేటలపై చేపట్టిన టోపోగ్రాఫికల్ సర్వే పనులు శనివారం రెండో రోజు కొనసాగాయి. బరాజ్‌లో ఇసుక మేటలు ఎంత మేర ఉన్నాయనేది నిపుణులు సర్వే ద్వారా తేల్చనున్నారు. వివరాల నివేదికను ఉన్నాతాధికారుల ద్వారా ఎన్‌డీఏస్‌ఏకు పంపనున్నట్లు తెలిసింది. వీరి వెంట భారీ నీటిపారుదల శాఖ ఈఈ యాదగిరి, అధికారులు ఉన్నారు. అలాగే మేడిగడ్డ బరాజ్‌లో బుధవారం పూణేకు చెందిన శాస్త్రవేత్తలు డాక్టర్ సంపత్, నాగరాజు ఆధ్వర్యంలో వరద ప్రవాహ అంచనా పరీక్షలు మూడు రోజులు నిర్వహించారు. ప్రస్తుతం బరాజ్‌లో వరద ప్రవాహం నిలకడగా ఉండడంతో శనివారం తాత్కాలికంగా నిలిచినట్లు తెలిసింది. మరో రెండు మూడు రోజుల్లో వరద ప్రవాహంలో మార్పులు ఏర్పడితే తిరిగి శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో ఏడీసీపీ (అకౌస్టిక్ డాప్లర్ కరెంట్ ప్రొఫెల్లర్) పరికరాన్ని పవర్ బోటుకు అమర్చి బరాజ్‌లో వరద ప్రవాహ పరీక్షలు నిర్వహించన్నుట్లు సమాచారం.

200 ఎకరాల్లో దుంగల సర్వే పూర్తి

తాడ్వాయి, సెప్టెంబర్ 14 : మండలంలోని మేడారం అడవులలో సుడిగాలి సృష్టించిన బీభత్సంలో నష్టంపై అంచనా వేసేందుకు అటవీ శాఖ అధికారులు చేపట్టిన సర్వే కొనసాగుతోంది. 200హెకార్లలో చెట్లు నేలకూలడంతో జిల్లాలోని 200మంది పైచిలుకు సిబ్బందితో గత 14రోజులుగా సర్వే నిర్వహిస్తున్నారు. చెట్ల కొలతలను లెక్కిస్తున్నారు. ఇప్పటి వరకు 200 ఎకరాల్లో దుంగల సర్వే పూర్తి అయినట్లు అధికారులు తెలిపారు. మరో 300ఎకరాల్లో సర్వే చేయనున్నారు.

18వరకు అథ్లెటిక్స్ ఎంపిక పోటీలు

ములుగురూరల్, సెప్టెంబర్ 14 : జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 14నుంచి 18వ తేదీ వరకు జాకారం సోషల్ వెల్ఫేర్ బాలుర గురుకుల పాఠశాల మైదానంలో అథ్లెటిక్స్ ఎంపిక పోటీలను నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాలకు 9440440037గల నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

సౌత్ జోన్ క్రీడలకు మైనార్టీ విద్యార్థుల ఎంపిక

భూపాలపల్లి రూరల్, సెప్టెంబర్ 14 : భూపాలపల్లిలో జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపిక పోటీల్లో మైనారిటీ గురుకుల కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటి హైదరాబాద్ జరిగే సౌత్‌జోన్ క్రీడలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్ వేణుగోపాల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 19, 20వ తేదీల్లో జరిగే క్రీడల్లో ఎం రాజు 400 మీటర్లు రన్నింగ్, జీ సాయి 200 మీటర్ల లాంగ్ జంప్, ఎండీ సమీరొద్దీన్ రన్నింగ్, ఎండీ ఫయాజ్ డిస్కస్ త్రో, వీ మణికంఠ 100 మీటర్ల రన్నింగ్‌లో పాల్గొంటారని తెలిపారు.

ఐదు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

చిట్యాల, సెప్టెంబర్ 14 : అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ఐదు ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రావణ్ కుమార్ శనివారం తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. జడల్‌పేట క్రాస్ రోడ్ వద్ద వాహనాలను తనిఖీలు చేస్తుండగా అనుమతి పత్రాలు లేకుండా ఇసుక రవాణా చేస్తున్న ఐదు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు చెప్పారు. కాల్వపల్లి గ్రామానికి చెందిన ట్రాక్టర్లుగా గుర్తించి ఇందారపు కొమురయ్య, మోరె సుశాంత్, కొత్తూరి శేఖర్, గొర్రె చంద్రయ్య, కన్నూరి నరేశ్‌పై కేసు నమోదు చేసినట్లు ఆయన చెప్పారు. తనిఖీల్లో ఏఎస్సై సమ్మిరెడ్డి, కానిస్టేబుల్ నవీన్, అస్లాం, లింగన్న, మమత పాల్గొన్నారు.

యువకుడిపై లైంగికదాడి కేసు నమోదు

వెంకటాపూర్, సెప్టెంబర్ 14 : మండల పోలీసు స్టేషన్ పరిధిలోని భూపాలపల్లి జిల్లాలోని ఓ గ్రామానికి చెందిన యువకుడిపై రేప్ కేసు నమోదు చేసినట్లు ములుగు సీఐ శంకర్, ఎస్సై జక్కుల సతీశ్‌లు తెలిపారు. శనివారం వారు మాట్లాడుతూ గ్రామంలో ఒంటిరిగా నిద్రిస్తున్న 60ఏళ్ల వృద్ధురాలిపై అదే గ్రామానికి చెందిన 25ఏళ్ల యువకుడు ఈ నెల 12న అర్ధరాత్రి లైంగికదాడికి ప్రయత్నించినట్లు తెలిపారు. బాధితురాలు చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు వారు తెలిపారు.

విద్యుదాఘాతంతో ఒకరి మృతి

రేగొండ, సెప్టెంబర్ 14 : గోరికొత్తపల్లి మండలం నిజాంపల్లి గ్రామానికి చెందిన బొమ్మ శంకర్(40) విద్యుదాఘాతంతో శనివారం మృతి చెందారు. కుటుంబ సభ్యుల కథనం మేరకు.. ఇంట్లో కరెంటు రావడంలేదని విద్యుత్ వైర్లను పరిశీలిస్తుండగా ఐరన్ పైపుకు వైర్లు తగలడంతో ప్రమాదవశాత్తు అక్కడికక్కడే మృతి చెందాడన్నారు. విద్యుత్ స్తంభం నుంచి ఇంటికి వచ్చే విద్యుత్ వైరు సపోర్టు తీగకు విద్యుత్ ప్రసరించి ప్రమాదం జరిగినట్లు తెలిపారు. ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై సందీప్‌కుమార్ తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన శంకర్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పానుగంటి శ్రీనివాస్ కోరారు.

విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలి

ఏటూరునాగారం, సెప్టెంబర్ 14 : విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు అశోక్ కోరారు. మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాల ఇరుగ్గా ఉండడంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు అందించకపోవడం, ఫ్యాన్లు, ఫర్నిచర్ లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. విద్యార్థులకు పూర్తి స్థాయిలో మరుగుదొడ్లు లేవు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆయన కోరారు. సమావేశంలో సంఘం నాయకులు వంశీ, మల్లికార్జున్ పాల్గొన్నారు.

ఈనెల 16న జన చైతన్య యాత్ర

కృష్ణ కాలనీ, సెప్టెంబర్ 14: జిల్లా కేంద్రం లో ఈనెల 16న తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జన చైతన్య యాత్ర నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్షుడు యాదండ్ల గట్టయ్య యాదవ్ పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమకారులంతా ఏకమై తన హక్కులను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం అంబేద్కర్ సెంటర్‌లోని అమరవీరుల స్తూపానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గట్టయ్య యాదవ్ మాట్లాడుతూ యాత్రకు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్, మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు పోతు జ్యోతిరెడ్డి హాజరుకానున్నందున ఉద్యమకారులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు జోగుల సమ్మయ్య, బోయిని రాజయ్య యాదవ్, ఎండీ బాబర్‌పాషా, దొంగల రాజేందర్, పున్నం రవి, చికుర్తి దేవేందర్, సత్యనారాయణ, సదానందం యాదవ్, పొలవేని అశోక్ యాదవ్, చికుర్తి భానుమూర్తి, జాగిరి అజయ్ యాదవ్, మదన్‌మోహన్ పాల్గొన్నారు.

సాయుధ పోరాట ఉత్సవాలు నిర్వహించాలి

తాడ్వాయి/వాజేడు, సెప్టెంబర్ 14 : ప్రతి గ్రామంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ఉత్సవాలను నిర్వహించాలని సీపీఐ నాయకులు పిలుపునిచ్చారు. ఉత్సవాల్లో భాగంగా తాడ్వాయి మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్ పాల్గొని మాట్లాడారు. ఈ నెల 11నుంచి 17వరకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ఉత్సవాల్లో భాగంగా మండలంలోని అన్ని గ్రామాల్లో వేడుకలు నిర్వహించాలని అన్నారు. ఆయన వెంట శ్రీనివాస్, నాగేశ్వర్‌రావు, రాంబాబు, లక్ష్మయ్య, సమ్మయ్య, ప్రసాద్, సుధీ ర్, అఖిల్‌ప్రకాశ్, రవి తదితరులున్నారు. వాజేడు మండలంలోని ధర్మవరం గ్రామంలో నిర్వహించిన వేడుకల్లో సీపీఐ జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జున్‌రావు, జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు ఆచంటి ప్రసాద్, నాయకులు రవీందర్, రాంబాబు, శ్రీనివాసరావు, సంతోష్ పాల్గొన్నారు.

స్విమ్మింగ్ పూల్ ప్రారంభం

భూపాలపల్లి రూరల్, సెప్టెంబర్ 14 : కొంతకాలంగా మూసి ఉన్న కృష్ణకాలనీ సింగరేణి స్విమ్మింగ్ పూల్ శనివారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా టీఎస్ జెన్‌కో ఇంజినీర్ కుమారస్వామి మాట్లాడుతూ స్విమ్మింగ్ పూల్‌ను తిరిగి ప్రారంభించినందుకు సింగరేణి జీఎంకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో సింగరేణి ఏరియా అధికార ప్రతినిధి కే మారుతి, తదితరులు పాల్గొన్నారు.


ఏటూరునాగారం మండల కేంద్రం బొడ్రాయి సెంటర్ లోని మండపం వద్ద 116 నైవేద్యాలతో పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గణనాథుడికి పూజలు చేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED HOSPITAL STAFF
jobs Apply Now!
★LAB TECHNICIANS–BOYS,
★PHARMACY BOYS (మందుల షాపు)
★OT BOYS కావలెను. సంప్ర : Guardian Hospital, Mulugu 'X' Road, Warangal. 12 to 2 PM.
NTW-0427

★Walk in Interview for Assistant Security Officer, Security for CCTV Monitoring. Cont: 7337313271, 9949499959
NTW-000

★Doctor/Gynaecologist (DGO/MS), X-Ray Technician, Lab Technicians, PRO's, Staff Nurses, Receptionist to work in Multispeciality Hospital in Madikonda, Hanamkonda. Cell: 9951020366
NTW-000

PLOT FOR SALE
★హన్మకొండ KITS కాలేజీ, అంబాల రోడ్డుకు మరియు ముచ్చర్ల రోడ్డుకు కొత్తగా వస్తున్న హైవేకు దగ్గర్లో 466.66 గజాలు గల ప్లాటు (40x105) అమ్మకానికి కలదు. సంప్ర: సెల్: 9553255936
NTW-326316

★క్లియర్ టైటిల్ (45W X 54D) వెస్ట్ ఫేస్, LRS & బోర్ సౌకర్యం కలిగిన KUDA ప్లాట్ అమ్మబడును. KU బైపాస్ 100 ఫీట్ రోడ్‌కు 100 మీటర్ల దూరంలో, రెడ్డి కాలనీ, హన్మకొండ. 9348489945.
NT-332518

CHANGE OF NAME
I, ABDUL MASOOD MOHD Date of Birth 10-06-1970 (New Name) previously called ABDUL MASOOD D.O.B.: 10-06-1968 (Old Name) and Residing at H.No 15-2-368, Rangampeta, Warangal District-506 007, Telangana, ndia,, and solembly declare,

సెప్టిక్ ట్యాంక్ క్లినర్
SepTeK
★సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్పర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-318996

EDUCATION
★గీజుబాయ్ సెట్విన్ వారి PPTTC దసరా ట్రైనింగ్ ప్రోగ్రాం ప్లే వే మెథడ్ బోధన, అక్టోబర్-2 నుండి ప్రారంభం. ట్రైనింగ్‌కి హాజరై SETWIN ద్వారా సర్టిఫికెట్ & ఉద్యోగం పొందండి. సెల్: 7382733795, 9491818630, HNK.
NTW-14951

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565